నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ఆదివారం, నవంబరు 24 2024 పేజీలు 8
గుంటూరు పల్నాడు


# ఇచ్చేది మూరెడు..! మెనూ బారెడు..!!

మెనూ చూస్తే బారెడు.. కేటాయింపులు చూస్తే జానెడు.. ఏం పెడతారు.. ఎలా పెడతారు.. కనీస ఆలోచన లేదు.. ఇక చిన్నారికి నెలకూ కూరగాయలు, పోపులకు కేవలం ఇచ్చేది రూ.45.. అదే గర్భిణీకి అయితే రూ. 112.50.. ఒక పక్క బయట మార్కెట్‌లో ధరలు మండిపోతున్నాయి... కేజీ కూరగాయలు కొనడమే గగనం.. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. వండి పెట్టలేమని చెబుతున్నారు.

- ఏం కొంటాం... ఏం పెడతాం
- అప్పుల చట్రంలో అంగన్వాడీలు
- భగ్గుమంటున్న నిత్యవసరాల ధరలు
- బిల్లులు చెల్లింపులో జాప్యం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**


ప్రభుత్వ ఆదేశాల మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజన ప?థకం మళ్లీ ప్రారంభమైంది. పూర్వ ప్రా?థమిక పాఠశాలల విద్యార్థులతో పాటు గర్భిణులు, బాలింతలకు కూడా పోషక విలువలు కలిగిన ఆహారం అం దించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గతంలోనే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికి కరోనా మహమ్మారి కారణంగా దాదాపు రెండేళ్లుగా లబ్ధిదారులకు డ్రై రేషన్

మిగతా 3 లో...

## ఎన్ఎస్పి కెనాల్లో పడి ఇద్దరు బాలికలు గల్లంతు..

### రెండు రోజుల గాలింపు అనంతరం దొరికిన ఇరువురి మృతదేహాలు..





**ఈపూరు మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని ముప్పాళ్ళ గ్రామం వద్ద గల అద్దంకి బ్రాంచి కెనాల్లో ఇద్దరు బాలికలు గల్లంతైన ఘటనలో స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఓ దినపత్రికలో విలేకరిగా పనిచేస్తున్న వనికుంట గ్రామానికి చెందిన తురిమెళ్ళ వెంకట నాగాంజనేయశర్మ తన ఇద్దరు కుమార్తెలు యామిని, కావ్యలతో ద్విచక్రవాహనంపై కెనాల్ మీదుగా వెళ్తుండగా వాహనం అదుపు తప్పి కెనాల్లో పడింది. కేకలు వేయడంతో

మిగతా 3 లో...

## పల్నాడు ఖ్యాతిని పెంచిన చీఫ్ విప్ పదవి

- వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

బహిరంగ సభలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, ఎంపీ లావు, జూలకంటి, చదలవాడ



**వినుకొండ, మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో నమ్మకంతో తనకు అప్పగించిన అసెంబ్లీలో చీఫ్‌విప్ పదవిని పల్నాడు ప్రజలు అందరికీ దక్కిన గౌరవంగానే భావిస్తానన్నారు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ పదవి రావడానికి అవకాశం ఇస్తూ 3వసారి భారీ ఆధిక్యంతో గెలిపించిన వినుకొండ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని, జన్మంతా కష్టపడ్డా వారి రుణం తీర్చుకోలేనన్నారు. చంద్రబాబు అప్పగించిన బాధ్యతలు సమర్థంగా నిర్వర్తిస్తానని, కష్టపడి

మిగతా 3 లో...

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

- పత్తి రైతు సమస్యలపై స్పందించి వేగంగా పరిష్కరించాం
- మరే సమస్యలున్నా నా దృష్టికి తీసుకురండి
- జడ్పీ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'పత్తి రైతుల సమస్యలు తెలుసుకోగానే మొట్టమొదటగా మేమే స్పందించాం. వేగవంతమైన నిర్ణయాలతో పత్తి కొనుగోలు, సీసీఐ కేంద్రాల ప్రారంభం తదితర నిర్ణయాలు జరిగాయి. ఇంకా ఏదైనా సమస్యలు

మిగతా 3 లో...

## వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటా : దొంతిరెడ్డి వేమారెడ్డి






**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శని వారం ఉదయం వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ ఉద్దేశించి ఎవరు భయపడాల్సిన అవసరంలేదని అన్నారు. మీకు అండగా జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుంది అన్నారు. పోలీసులకు భయపడాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియా కార్యకర్తలు కోసం నేనెప్పుడూ అండగా ఉంటాను ఏ సమయంలోనైనా నాకు ఫోన్ చేయవచ్చు ప్రతి కార్యకర్తకు నేను తోడుగా ఉంటా అన్నారు. సోషల్ మీడియాలో కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న వాటిపైనే పోస్టులు పెట్టాలి తప్ప వ్యక్తిగత పోస్టులు పెట్టవద్దు కార్యకర్తలకు హితవు పలికారు. మన వైపు తప్పు లేనంతవరకు మీ కోసం నేను ఎంత దూరమైన వస్తా అన్నారు. ఈసమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా గుంటూరు జిల్లా కన్వీనర్స్, నియోజకవర్గ కోకన్వీనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి ఒక లక్ష ఆరు రూపాయలు విరాళం




**దుగ్గిరాల, మేజర్. న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాత కే శ్రీనివాస రావు విరాళమును అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు .వడ్డేశ్వరం గ్రామమునకు చెందిన కే శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులు శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ఒక లక్ష ఆరు రూపాయల విరాళమును అందజేశారు. శ్రీనివాసరావు విజయలక్ష్మి దంపతులను ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి చిత్రపటంను తీర్థ ప్రసాదములను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ఫౌండర్ ట్రస్ట్ అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

- మట్టిని అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్.
- మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్

మంగళగిరి మేజర్ న్యూస్ : అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపి తరలిస్తే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసు కుంటామని రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ హెచ్చరించారు. మంగళగిరి మండల గ్రామీణ పరిధిలోని నవులూరు, ఎర్రబాలెం, బేతపూడి, గ్రామాలలో అక్రమ మట్టి తవ్వకాలు జరిపితే కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకట్ హెచ్చరిం చారు. నవులూరు గ్రామ శివారులో మట్టి అక్రమ రవాణా జరుగుతుందని రాబడిన సమాచారం మేరకు జెసిబి, ట్రాక్టర్ తో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరపరచడం జరిగిందని ఎస్ఐ వెంకట్ తెలిపారు. గ్రామాలలో ముఠాలుగా ఏర్పడి మట్టి తోవకాలు జరిపిన వారిపై ఇప్పటికే చట్ట ప్రకారం చర్యలు తీసుకున్నామని, ఇలా ముఠాలుగా ఏర్పడి మట్టి తవ్వకాలు జరిపి తరలిస్తే కేసులు నమోదు చేసి జైలుకు తరలించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. రెవెన్యూ, మైనింగ్ శాఖ



అనుమతులు లేకుండా చట్ట వ్యతిరేకంగా ఎవరైనా మట్టి తవ్వకాలు జరిపితే చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాల్సి వస్తుం దని మట్టి తవ్వకాదారులను, తరలించే వారిని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే ముఠాలుగా, వర్గాలుగా ఏర్పడి అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ వెంకట్ తెలిపారు. మండల రూరల్ పరిధిలోని ప్రజలు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడరాదని, అలా పాల్పడిన యెడల వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బడతాయని ఎస్సై వెంకట్ హెచ్చరించారు.

# శంకర్ విలాస్ పై ఓవర్‌తో పాటు ఆర్యూబీ కూడాఅవసరమే

## పౌర సంస్థల విజ్ఞప్తి




గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నడిబొడ్డున 1956లో నిర్మించిన శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ ప్రస్తుతం ట్రాఫిక్ రద్దీతో కొనసాగుతున్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వ రవాణా శాఖా మాత్యులు నితిన్ గట్కరి, కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవ మేరకు శంకర్ విలాస్ ఫ్లైఓవర్ కు రూ. 98 కోట్ల నిధులు కేటాయించడం పట్ల జనచైతన్య వేదిక, అవగాహన, రేట్ పేయర్స్ అసోసియేషన్, మానవత, నేస్తం, గుంటూరు కేసరి సేవా సమితి, కోవిడ్ ఫైటర్స్ సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ రోడ్ అండర్ బ్రిడ్జ్ కూడా నిర్మిస్తే నగర వాసులకు మరింత సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈనెల 23వ తేదీ గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో పౌర సంస్థల ప్రతినిధులు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ తో పాటు రోడ్డు అండర్ బ్రిడ్జ్ నిర్మిస్తే బ్రాడీపేట, అరండల్ పేటలలో కేంద్రీకృతమైన వాణిజ్య కార్యక్రమాలకు, రైల్వే స్టేషన్, మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్, కోర్టు సముదాయం, సెయింట్ జోసెఫ్ హాస్పిటల్, ప్రభుత్వ మహిళ కళాశాలకు వెళ్ళే వాహనదారులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రతిరోజు సగటున 50వేల వాహనాలు ప్రయాణం చేస్తున్న పరిస్థితులలో రోడ్డు అండర్ బ్రిడ్జ్ కూడా ఉంటే సైకిళ్లు, రిక్షాలు, బైకులు, ఆటోలు, కార్లు, అంబులెన్స్ లు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రయాణించవచ్చు అన్నారు. రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ ఒకటే ఉంటే పెద్ద వాహనాలకు మాత్రమే ఉపయోగం ఉంటుందన్నారు. రోడ్ అండర్ బ్రిడ్జ్ వలన కూడళ్ళల్లో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కావు అన్నారు. వర్షాకాలంలో రోడ్డు అండర్ బ్రిడ్జి వలన నీరు నిలబడుతుందని, డ్రైనేజీ సమస్య ఉత్పన్నమవుతుందనే అపోహాలు ఉన్నాయని, సక్రమమైన ప్రణాళికతో నిర్మిస్తే ఈ సమస్య అధికమించ గలమన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం ఆలస్యం కాకుండా నిర్ణీత కాల పరిమితులో పూర్తి చేసే విధంగా నిబంధనలు రూపొందించి అమలు చేయాలన్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణానికి ముందు ప్రత్యామ్నాయ రోడ్డు మార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా బ్రాడీపేట, అరండల్ పేటలలో నిర్మాణ సమయంలో ట్రాఫిక్ సమస్యను నివారించుకోగలమన్నారు. అరండల్ పేట 10వ లైను, బ్రాడీపేట 14వ క్రాస్ రోడ్డు, డొంక రోడ్డులను విస్తరింప చేయడం ద్వారా ట్రాఫిక్ సమస్యను అధిగమించుకోగలమన్నారు. మీడియా సమావేశంలో జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి, అవగాహన కార్యదర్శి కొండా శివరామి రెడ్డి, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, గుంటూరు కేసరి సేవా సమితి కన్వీనర్ నడింపల్లి గురు దత్, గుంటూరు రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓ. నారాయణ రెడ్డి, జన చైతన్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పి శేషుబాబు, కోవిడ్ ఫైటర్స్ ముజీబ్ భాషా, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పన్నాల సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## "నాసా" ప్రాజెక్టుకు అర్హత సాధించిన

సత్తెనపల్లి,మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ నాగార్జున నగర్ బ్రాంచ్ లోని 10 మంది విద్యార్థులు అమెరికా వారి నాసా వారికీ సహాయంగా పలు రకాల ప్రాజెక్టులు చేయడానికి అర్హత సాధించారు. శనివారం నాసా సంస్థ పంపిన కిట్స్ ను గవర్నమెంట్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి చదువులు చదవాలంటే మంచి ఆహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్యంపై జాగ్రత పాటించాలన్నారు.నాసా ప్రాజెక్టులతో పాటు ఇంకా ఎన్నెన్నో మంచి సైన్స్ ప్రయోగాలు చేయాలని, మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్కూల్స్ ఏజిఎం డా. అంజయ్య, రీజనల్ ఇంచార్జి అప్పాజీ, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ఇచ్చేది మూరెడు..!మెనూ బారెడు..!!

(మొదటి పేజీ తరువాయి)

అందించారు. గతకొద్ది నెలలుగా చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో భోజనం వండిపెడుతున్నారు. అయితే జూలై 1 నుంచి గర్భిణులు, బాలింతలకు మధ్యాహ్న భోజనం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే వండి వడ్డించాలని ప్రభుత్వం తాజాగా ఆదేశాలివ్వడంతో పాటు మెనూ కూడా నిర్ణయించింది. అనే అంగన్వాడి కేంద్రాల్లో వండి పెట్టే భోజనం తినేందుకు గర్భిణులు తల్లులు ముందుకు రావడం లేదని తెలిసింది, మెనూ ప్రకారం ఒక్కో కేంద్రంలో రోజుకు కనీసం 30 మందికైనా ఆయాలు మధ్యాహ్న భోజనం తయారు చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు కోడిగుడ్లు ఉడికించడం కూడా ఆయాల బాధ్యతే. అయితే ఒక్క ఆయాతో ఈ పనులు నిత్యం ఏ విధంగా సాగుతాయన్న ప్రశ్న తలెత్తుతోంది.ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసేందుకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేశారు. అయితే అంగన్ వాడీ కేంద్రాల్లో ఒక్క ఆయా మాత్రమే చిన్నారులను వారి ఇంటి నుంచి తీసుకొచ్చి తిరిగి ఇంటికి పంపడం, భోజనం అనంతరం చిన్నారుల చేతులు శుభ్రపర్చడం వంటి పనులు నిర్వర్తించాల్సి ఉంటుంది. దీంతో పాటు మధ్యాహ్న భోజనం తయారు చేసిన వంట పాత్రలను తిరిగి శుభ్రపర్చడం వంటి అదనపు పనులు ఆయా లకు భారంగా కాసున్నాయి. దీంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. మేం చేయాలని చెబుతున్నారు.

**ముందు పెట్టుబడి పెట్టాల్సిందే...**

మధ్యాహ్న భోజనానికి అవసరమైన బియ్యం, కందిపప్పు, నూనె,కోడిగుడ్లను ప్రభుత్వమే సరఫరా చేస్తోం ది. అయితే కూరగాయలు,పోపులు, గ్యాస్‌ను అంగన్‌వాడీలు ముందుగా పెట్టుబడి పెట్టి కొనుగోలు చేయాల్సిందే. నెలంతా ఖర్చు చేసి మాసాంతరం బిల్లులు సమర్పిస్తే ప్రీ స్కూల్ పిల్లలు ఒక్కొక్కరికి



రోజుకు కూరగాయలకు రూ.1.25 పైసలు, పోపులకు 25 పైసలు, గర్భిణులు, బాలింతలకు కూరగాయలకు రూ.3, పోపులకు 75 పైసలు వంతున ప్రభుత్వం చెల్లిస్తుంది. అంటే నెలకూ ఒక్కొక్క చిన్నారికి రూ.45, గర్భిణు లకు రూ.112.50 చెల్లిస్తారనమాట. కొత్తగా పథకం ప్రారం భించినా పాత మెనూనే అమలు చేస్తున్నారు.

**వారం మెనూ ఇలా..**

ఒక్కొక్క రోజు ఒక్కొక్క పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకు కూరలతో భోజనం ఉండేలా మెనూ రూపొందించారు. సోమవారం తల్లులకు అన్నం, దోసకాయ పప్పు, కోడిగుడ్డు కూర, 200 మి.లీ. పాలు అందిస్తారు. పిల్లలకు అన్నం దోసకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు ఇస్తారు. మంగళవారం అన్నం, టమాటా పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు : పులిహోర, టొమాటో పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ బుధవారం అన్నం, ఆకుకూర పప్పు, కోడి గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, ఆకుకూర పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ గురు వారం తల్లులకు ఎగ్‌ఫ్రైడ్ రైస్, ఆకుకూర కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం ఆకుకూర, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలుబీ శుక్రవారం అన్నం, బీరకాయ లేదా మునగాకు లేదా పాలకూరతో గుడ్డు కూర, 200 మి.లీ పాలు, పిల్లలకు అన్నం, సొరకాయ పప్పు, ఉడికించిన కోడి గుడ్డు-1, 100 మి.లీ పాలు, శనివారం తల్లులకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, కూరగాయలతో సాంబారు, 200 మి.లీ పాలు, పిల్లలకు వెజిటబుల్ రైస్, ఆకుకూర, ఉడికించిన కోడిగుడ్డు-1, 100 మి.లీ పాలను అందించనున్నారు.

**గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరిగా ప్రతిరోజు అందించాలి.**

రాష్ట్రంలో మాతా శిశు మరణాలు తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా చాలామంది గర్భిణీలు, బాలింతలు, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయడానికి సుఖంగా లేరని అధికారులకు సమాచారం అందుతుంది. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాల నుంచి అంగన్వాడీ కేంద్రాలలో నమోదైన గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్నారులకు మెనూ పదార్థాలు నేరుగా వారికే అందజేశారు.

---

## ఎన్ఎస్పి కెనాల్లో పడి ఇద్దరు బాలికలు గల్లంతు..

(మొదటి పేజీ తరువాయి)

అక్కడి స్థానికులు వెంటనే శర్మను తాటికొమ్మ సాయంతో రక్షించారు. అయితే అతని ఇద్దరు కుమార్తెలను కాపాడేందుకు స్థానికులు ప్రయత్నించగా ఫలితం లేకుండా పోయింది. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఈపూరు ఎస్ఐ ఉమామహేశ్వరరావు తెలిపారు. కాగా ఘటన జరిగిన వెంటనే ఎస్సై ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు రంగంలో దిగి గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం పెద్ద కుమార్తె యామిని మృత దేహం, శనివారం చిన్న కుమార్తె కావ్య మృతదేహం దొరికినట్లు పోలీసులు తెలిపారు.

## పల్నాడు ఖ్యాతిని పెంచిన చీఫ్ విప్ పదవి

(మొదటి పేజీ తరువాయి)

పనిచేసి చీఫ్ విప్ పదవితో పాటు ప్రభుత్వానికి మంచి పేరు ప్రఖ్యాతలు వచ్చేలా చేస్తామని పేర్కొన్నారు. చీఫ్ విప్ హోదాలో మొదటిసారి నియోజకవర్గంలో అడుగుపెట్టిన ఎమ్మెల్యే జీవీకి శనివారం పండగ వాతావరణంలో సంబరాల స్వాగతం లభించింది. శావల్యాపురం మండలం గంటావారిపాలెం నుంచి వినుకొండ శివయ్య స్తూపం సెంటర్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహా పలువురు ముఖ్యనాయకులు స్వాగత ర్యాలీలో పాల్గొన్నారు. వినుకొండ శివయ్య స్తూపం సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో జీవీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడారు. మొదట మాట్లాడిన చీఫ్ విప్ జీవీ తరలివచ్చిన కూటమి నాయకులు, కార్యకర్తలకు, వినుకొండ, పల్నాడు ప్రజలందరినీ గౌరవిస్తూ చీఫ్ విప్ పదవిచ్చిన సీఎం చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు పల్నాడు జిల్లాకు పదేళ్ల పాటు పార్టీ అధ్యక్షుడిగా అవకాశం కల్పించారని, ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు పల్నాడులో అన్ని స్థానాలు గెలిచినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇకపై చంద్రబాబు బాటలో స్వర్ణాంధ్రప్రదేశ్-2047ను సాధించడమే తమందరి లక్ష్యమని తెలిపారు. పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలమంతా సమష్టిగా కష్టపడతామని, కొండంత అండగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, వినుకొండ నియోజకవర్గాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతీ ఇంటికి కుళాయి కనెక్షన్ ఇచ్చి సురక్షితమ మంచినీళ్లు ఇచ్చి ప్రజల రుణం తీర్చుకుంటామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో గోదావరి-పెన్నా అనుసంధానం తప్పనిసరిగా సాధ్యపడుతుందన్నారు. గోదావరి జలాలను సాగర్ కుడి కాల్వలో కలుపుతామని, సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడే గోదావరి జలాలతో 2 పంటలు పండించుకుంటామని, రానున్న 3-4 సంవత్సరాల్లోనే ఇది జరిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు జీవీ ఆంజనేయులును చీఫ్ విప్‌గా నియామకం అభినందించదగిన విషయమన్నారు. ప్రజలకు పనిచేస్తేనే, ప్రజలు ఆశీర్వదిస్తేనే ఇవన్నీ వస్తాయనే విషయం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. హామీల అమలు విషయంలో ఎవరు కంగారు పడాల్సిన పనిలేదని కూటమి ప్రభుత్వం వచ్చి 4 నెలలే అయిన విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఏదైనా తప్పులు జరిగితే ప్రజలూ తమ దృష్టికి తీసుకురావాలని, నాయకులు కూడా గ్రామాల్లో కుదిరిన మేర ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల, నరసరావుపేట ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నా నా దృష్టికి తీసుకురండి పరిష్కరిస్తాం.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక జెడ్పి కార్యాలయంలో శనివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు రైతు సమస్యలు, గణాంకాలపై అధికారులను కొన్ని నివేదికలు అడిగారు. ఈ క్రాప్, పంట బీమా సౌకర్యం, కౌలు కార్డులు తదితర అంశాలపై జడ్పీ సమావేశంలో చర్చలు జరిగాయి. అనంతరం విలేకరులతో పెమ్మసాని గారు మాట్లాడుతూ వరి, పత్తి తదితర వ్యవసాయ సంబంధిత సమస్యలు, రైతాంగ సమస్యలపై సమావేశంలో చర్చలు జరిగాయి అన్నారు. ఆయా సమస్యలపై కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా, రైతులకు ఉపయోగపడేలా పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టియాన, బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నక్కా ఆనందబాబు, కలెక్టర్ నాగలక్ష్మి, బాపట్ల జాయింట్ కలెక్టర్ ప్రాకర్ జైన్, ఎమ్మెల్సీలు లక్ష్మణరావు, యేసు రత్నం, జడ్పీ సీఈవో జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

## -వర్సిటీలో న్యాయ సలహా కేంద్రం ఏర్పాటు హర్షనీయం - రెక్టర్ ఆచార్య రత్న షీలా మణి



ఏ ఎన్ యు / పెదకాకాని, మేజర్ న్యూస్ :-చట్టంలో స్త్రీ పురుషులు సమానమే అన్నప్పటికీ భారతదేశంలో ఇప్పటికీ మహిళని ద్వితీయ శ్రేణి పౌరుడిగా గుర్తిస్తున్నారని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ రెక్టార్ ప్రొఫెసర్ కె .రత్నశషీలా మణి అన్నారు. శనివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని పీజీ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ ఆఫ్ లీగల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ విభాగాలు సంయుక్తంగా లీగల్ ఎయిడ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెక్టర్ రత్నషీలామణి హాజరై ప్రసంగించారు. న్యాయవిద్యను అభ్యసిస్తున్న వారిలో అధిక శాతం మంది బాధితులు, అణగారిన వర్గాల ప్రజలు ఉండటం బాధాకరమన్నారు. భారతదేశం కర్మ సిద్ధాంతాన్ని ఆచరిస్తుండటంతో ప్రజలు తమ హక్కులని గుర్తించడంలో వెనుకబడ్డారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన ఉచిత న్యాయ సహాయం ప్రతి పౌరుడికి అందుబాటులో ఉందన్న విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ న్యాయపోరాటం చేయటం ద్వారా తమ హక్కులను కాపాడుకోవాలని ఆమె తెలియజేశారు.గౌరవ అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయం అంతట జీవవైవిధ్య చట్టాలు క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని, మరి ముఖ్యంగా వ్యక్తుల హక్కులను కాపాడేందుకు యూనివర్సిటీ యంత్రాంగం శాయశక్తుల కృషి చేస్తుందని చెప్పారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ కామర్స్ అండ్ లా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎం. సురేష్ కుమార్ మాట్లాడుతూ న్యాయ సలహాలు ఈ రోజున అంగడి సరుకులు లాగా మారిపోయాయని అన్నారు. నేడు న్యాయ సహాయం అందించటానికి అనేక వ్యవస్థలతో పాటు అనేకమంది న్యాయ నిపుణులు అందుబాటులో ఉన్నా కూడా వాటిని అందుకుని లబ్ధి పొందేవారు చాలా తక్కువ మంది ఉన్నారని పేర్కొన్నారు.

గుంటూరు ఫ్యామిలీ కోర్టు మరియు 12వ,అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి. చక్రపాణి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వేధింపుల గురించి సంబంధిత చట్టంలోని సెక్షన్ 3 నుంచి 5ఏ కింద అనేక నిబంధనలు ఉన్నాయన్నారు. ఈ వేధింపుల చట్టం ద్వారా న్యాయవ్యవస్థ న్యాయం చేయటమే కాకుండా ప్రభుత్వం ద్వారా బాధితులకి కొంత ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తుందని చెప్పారు. జిల్లా న్యాయ సేవ సాధికారత సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ డివిజన్ సివిల్ జడ్జ్ లీలావతి మాట్లాడుతూ తరతరాలు కేసులతో సమయాన్ని, ధనాన్ని వృధా చేసుకోవడం కంటే రాజీ పెట్టుకోవడం ద్వారా ఇరు పార్టీలు ఆనందం పొందవచ్చని పేర్కొన్నారు. అలాగే పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు గురించి సంబంధిత చట్టాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుంటూరు నాలుగవ అదనపు సీనియర్ డివిజన్ సివిల్ జడ్జ్ ఎం. కుమిదిని మాట్లాడుతూ మహిళలపై గృహాలలో జరుగుతున్న దాడులు వారికి చట్ట ప్రకారం కలిగి ఉన్న హక్కులను వివరించారు. సుప్రీంకోర్టు సహా అనేక ఉన్నత న్యాయస్థానాలు గృహహింసపై వెలువరించిన తీర్పులను ఈ సందర్భంగా విద్యార్థులకు ఉదాహరించి చెప్పారు. న్యాయ విభాగాధిపతి ప్రొఫెసర్ లక్కరాజు జయశ్రీ మాట్లాడుతూ ఈ విభాగంలో నాలుగు దశాబ్దాలుగా కొనసాగిన న్యాయ సేవా కేంద్రం మధ్యలో కొన్ని కారణాల వలన నిలిచిపోవడంతో తిరిగి పునరుద్ధరణ చేయడం ద్వారా అనేకమంది ఉద్యోగులకు విద్యార్థులకు ఈ కేంద్రం పలు విధాలుగా సహాయపడుతుందని వివరించారు. చివరగా న్యాయమూర్తులకు వర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవిభాగపు అధ్యాపకులు డాక్టర్ నూతక్కి సతీష్, డాక్టర్ పివి రమణ, డాక్టర్ వై ఎన్ వి కిషోర్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జి. సతీష్ కుమార్, డాక్టర్ జ్యోతి సంపూర్ణ, చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ సాయి జూనియర్ కళాశాలలో సైన్స్ ఎక్స్పో అండ్ క్విజ్ కాంపిటీషన్స్



వినుకొండ మేజర్ న్యూస్ :- విశ్వ సాయి జూనియర్ కళాశాలలో వినుకొండ నియోజక వర్గస్థాయి పాఠశాలల్లో 8 9 మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైన్స్ ఎక్స్పరిమెంట్స్ పై కాంపిటేషన్స్ మరియు క్విజ్ కాంపిటీషన్నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యమ్.ఈ.ఒ జప్రుల్లాఖాన్, బెజవాడ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బి.వి.నాగేశ్వరరావు, భారతీ బీ.ఈ.డి. కళాశాల డైరెక్టర్ గాలి శ్రీనివాసరావు, రిటైర్డ్ హెచ్ ఎం భాగవతల రవికుమార్ మరియు కళాశాల అధ్యాపకు గ్రంథము విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 120 మంది సైన్స్ ఎక్స్పరిమెంట్స్ ప్రజెంటేషన్ చేయడం జరిగింది, అలాగే 40 టీంలు క్విజ్ లో పాటిస్పేట్ చేయడం జరిగింది. వీరికి బహుమతులు వీటితో పాటు సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది అని కళాశాల డైరెక్టర్ డాక్టర్ యడవల్లి శ్రీనివాస్ శర్మ, ప్రిన్సిపాల్ శ్రీవల్లి పావని తెలియజేశారు.



## మాచర్ల పురపాలక సంఘాన్ని తనిఖీలు చేసిన:- మున్సిపల్ రీజినల్ డైరెక్టర్



మాచర్ల, మేజర్ న్యూస్ :- మాచర్ల పురపాలక సంఘాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ హరికృష్ణ శని వారం సందర్శించి తనిఖీలు చేశారు.అందులో భాగంగా అడ్మిని స్ట్రేటివ్, వార్డ్ ఎనిమిటి సెక్రటరీలు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.తక్షణమే ప్రాపర్టీ టాక్స్, వాటర్ టాక్స్ పనులను వసూలు చేయాలని కమిషనర్ వేణుబాబు,సిబ్బందిని ఆదేశించారు.

## బంజారాల సమస్యలపై ఎంపీకి వినతిపత్రం అందజేత



బొల్లాపల్లి మేజర్ న్యూస్ :-బంజారాల డిమాండ్ హక్కుల గురించి బొల్లాపల్లి మండలంలోని కొన్ని సమస్యల గురించి మన పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుకి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గిరిజన నేత మూడవతు వ్యాగ్య నాయక్ బంజారాల యొక్క సమస్యల గురించి రిప్రజెంటేషన్ ఇచ్చారు.బంజారాల ఆరాధ్య దైవం సంత శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినముగా ప్రకటించాలి. మరియు సేవాలాల్ మహారాజు జయంతిని రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. ప్రతి తండా మరియు మండల స్థాయి లేదా నియోజకవర్గస్థాయిలో దామాషా ప్రకారం బంజారా భవనాలు ఏర్పాటు చేయాలి. బంజారాల డిక్లరేషన్ ప్రకటించాలి. తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలిలో బంజారా లకు శాశ్వత సభ్యత్వం కల్పించాలి.బొల్లాపల్లి మండలాన్ని లాజిస్టిక్ హబ్గా మార్చాలి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి.వరికపూడి సెల ప్రాజెక్టు ద్వారా బొల్లాపల్లి మండలంలోని త్రాగునీరు మరియు సాగునీరు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. ప్రతి తండాలో 500 జనాభా కలిగిన తండాలను పంచాయతీలు మరియు రెవిన్యూ డివిజన్ గా మార్చాలి. ఈ సమస్యలను అర్జీ ద్వారా మన శ్రీకృష్ణదేవరాయలుకి అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించి లోకేష్ తో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

# కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన

## గోడ పత్రికలో ఆవిష్కరణ




పెదకాకాని,మేజర్ న్యూస్:- కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 13 కేంద్ర కార్మిక సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రంలో ఈనెల 26న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా గుంటూరులో జరిగే నరసింహ ర్యాలీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో రైతులు, కార్మికులు, ప్రజా సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరుణ్ కుమార్, హనుమంతరావు పిలుపునిచ్చారు. శనివారం పెద్దకాకని సెంటర్లో సిఐటియుసి కార్యాలయంలో పుప్పాల సత్యనారాయణ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. అనంతరం గోడ పత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో పొన్నూరు ఏరియా నాయకులు ఏఐటియుసి శ్రీనివాసు, శ్రీనివాస రావు, వెంకట్రావు, రాజు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటి ఆగ్రహారం రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## గుంటూరు నగర కమిషనర్ ఆదేశం



గుంటూరు, మేజర్ న్యూస్: ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ విస్తరణ పనుల జాప్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని పనులు వేగంగా జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశిచారు. శనివారం జిఎంసి మెయిన్ ఆఫీస్ లోని కమిషనర్ చాంబర్లో ఏటి అగ్రహారం రోడ్ విస్తరణలో కోర్ట్ కేసులు దాఖలు చేసిన వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ ఏటి అగ్రహారం ప్రధాన రహదారి విస్తరణ పనులు జాప్యం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పనులను త్వరగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. విస్తరణ పనుల పై కొందరు కోర్ట్ కి వెళ్లారని, సోమవారం నుండి 3 రోజుల్లో ఏటి అగ్రహారం మెయిన్ రోడ్ మాస్టర్ ప్లాన్ ని సర్వే చేసి బౌండరీలు ఫిక్స్ చేయాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ సర్వే సమయంలో కోర్ట్ కి వెళ్లిన వారికి కూడా ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న టిడిఆర్ బాండ్లు, స్ట్రక్చరల్ నష్ట పరిహారం అందించడానికి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుంటూ రోడ్, డ్రైన్, సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులను వేగంగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో సిటి ప్లానర్ రాంబాబు, ఈఈ కోటేశ్వరరావు, ఏసిపి వెంకటేశ్వరరావు, డిఈఈ మధుసూదన్, టిపిఎస్ లు, టిపిబిఓలు తదితరులు పాల్గొన్నారు.

# దగా పడుతున్న ధాన్యం రైతు



- కౌలు రైతులకు కోలుకోలేని దెబ్బ
- తగ్గుతున్న దిగుబడి
- పెరుగుతున్న ఖర్చులు

**కాలం' కలిసొచ్చింది.. కాల్వలు నిండుగా ప్రవహిస్తున్నాయి.. రెండేళ్ల తర్వాత వరి సాగు కళకళలాడుతోంది.. జులై చివర్లో వేసిన పంట కోతలు మొదలయ్యాయి.. చేతికొచ్చిన పంటను దళారులు దోచుకుంటున్నారు.**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'కాలం' కలిసొచ్చింది.. కాల్వలు నిండుగా ప్రవహిస్తు న్నాయి.. రెండేళ్ల తర్వాత వరి సాగు కళకళలాడుతోంది.. జులై చివర్లో వేసిన పంట కోతలు మొదలయ్యాయి.. చేతికొచ్చిన పంటను దళారులు దోచుకుంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో. సోనా మసూరి రకాలను ఎక్కువగా సాగు చేశారు. ఖరీఫ్‌లో సాధారణ సాగు దాదాపు 1.66. లక్షల హెక్టార్లు, ఈ సాగైంది. ఎకరాకు సగటున 35 నుంచి 40 సంచుల దిగుబడి వస్తోందని రైతులు చెబుతున్నారు. క్వింటా ధాన్యం మద్దతు ధరను కేంద్రం 'ఏ' గ్రేడును రూ.2320, 'బి' గ్రేడును రూ.2300 ప్రకటించింది. జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో వ్యాపారులకే విక్రయించాల్సి వస్తోంది. గతేడాది సంచి (75 కిలోలు) రూ.2450 వరకు పలికింది.. ఈ ఏడాది రూ.1,400 వరకు పడిపోయింది.

## • భయపెడుతున్న తుపాను

మరో వైపు శనివారం అల్పపీడనం ఏర్పడిందని చెబుతున్నారు. దీనివల్ల ఈనెల . 26 నుంచి చెదురు మధురుగా వర్షం కురిసే అవకాశం ఉందన్న వార్తలు రైతులను కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. " గతేడాదితో పోలిస్తే ఒక సంచి(75 కిలోలు)కి రూ.1000 ధర తగ్గింది.

ఇంతగా ధర పడిపోవడం గతంలో ఎన్నడూ చూడలేదు. ఈ ధరకే అమ్మితే రైతులకు కష్టం వృథా కావడం, నష్టం మిగలడం ఖాయంగా కన్పిస్తోందని" రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు." అల్పపీడనం కారణంగా వర్షాలు కురిసే సూచనలు కన్పిస్తే కోతకు వచ్చిన పంటను వెంటనే నూర్పిడి చేయాలి.. కోత సమయంలో పొలంలో నీళ్లు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఒకవేళ పంట నేలకొరిగితే వెంటనే కట్టలు కట్టి యూరియా చల్లాలని" వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

## • కౌలు రైతులకు కోలేని దెబ్బ

ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా చాలా మంది కౌలుకు తీసుకుని వరి సాగు చేశారు.రూ.40 వేలు పంటకు పెట్టుబడి, కౌలుతో కలిపితే మొత్తం రూ.65 వేలు అవుతుంది. ఎకరా పంట అమ్మితే కేవలం రూ.50 వేల నుంచి రూ.52 వేలు వస్తుంది. కౌలు రైతుకు ఎకరాకు కనీసం రూ.10 వేల వరకు నష్ట పోతున్నారు.

"కౌలు కింద ఎకరాకు 10 నుండి 12 బస్తాల ధాన్యం ఇచ్చేలా ఒప్పందం చేసుకొని వరి సాగు చేస్తే. ఎకరాకు రూ.40 వేల పెట్టుబడి పెట్టా.. 40 బస్తాల వరకు దిగుబడి రావాలి.. 30 నుంచి 35 బస్తాలే వస్తున్నాయని అనేక మంది రైతులు చెబుతున్నారు.

గత నెలలో జిల్లాలో చెదురు మధురుగా కురిసిన వర్షాలు తీవ్రంగా దెబ్బతీశాయని కొంతమంది కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి సాగుకు అవుతున్న ఖర్చులు, పెట్టుబడి, కౌలు ధరలను గుర్తించి ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వంపై ఉందని రైతులు కోరుచున్నారు.

# మన రాజ్యాంగం మహోన్నతం

**ఏపీలోని అమరావతి హైకోర్టు జస్టిస్ జీ.రామక్రిష్ణ ప్రసాద్**

**విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు**




చేబ్రోలు, మేజర్ న్యూస్: ప్రపంచ దేశాలలోని రాజ్యాంగాలలో మన దేశ రాజ్యాంగం మహోన్నతమైనదని ఏపీలోని అమరావతి హైకోర్టు జస్టిస్ జీ.రామక్రిష్ణ ప్రసాద్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీలోని అమరావతి హైకోర్టు జస్టిస్ జీ.రామక్రిష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు న్యాయశాస్త్రాన్ని అభ్యసించి సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం దక్కేలా కృషి చేయాలన్నారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించే విద్యార్థులు ప్రతి రోజూ కొత్త విషయాలను, సరికొత్త టెక్నాలజీలను నేర్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. భారత పౌరులు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను కాపాడుటకు రాజ్యాంగంలో సమానత్వపు హక్కు, వ్యక్తి స్వేచ్ఛ స్వాతంత్రపు హక్కు, దోపిడీను నిరోధించే హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, విద్య, సాంస్కృతిక హక్కులను రాజ్యాంగంలో పొందుపరచి వీటి పరిరక్షణ బాధ్యతలను న్యాయస్థానాలకు అప్పగించిందన్నారు. సమాజంలోని ప్రతి సమస్యను పరిష్కరించేది లాయరేనని పేర్కొన్నారు. న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రతిరోజూ సమాజంలో ఎటువంటి సంఘటనలు, పరిణామాలు సంభవిస్తున్నాయో గమనిస్తూ ఉండాలన్నారు. న్యాయవాది వృత్తి సవాళ్లతో కూడుకున్నదని, ఇందులో రాణించాలనుకునే విద్యార్థులు పుస్తకాలు, జర్నల్స్ బాగా చదవాలన్నారు. ప్రస్తుతం డిజిటలైజేషన్, సైబర్ నేరాలు పెరుగుతున్నందు వలన న్యాయశాస్త్రం చదివే విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ వంటి కొత్త టెక్నాలజీలపై పట్టు సాధించాలన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్స్, స్పోర్ట్స్, ఎంటర్‌టైన్‌మెంట్ వంటి అన్ని రంగాలు కూడా ప్రైవేటేజేషన్ చెందుతుండటం వలన ప్రతి ఒక్క కంపెనీ వారికి సంబంధించిన క్లైంట్లతో అగ్రిమెంట్లు, చట్టాలు చేసుకుంటున్నాయన్నారు. ఈ నేపథ్యంలో న్యాయశాస్త్రం చదివిన విద్యార్థులకు విపరీతమైన డిమాండ్ పెరిగిందన్నారు. న్యాయ శాస్త్రమంటే కోర్టులో వాదన చేసేవారు మాత్రమే కాదని ప్రతి పరిశ్రమ, కంపెనీలలో న్యాయశాస్త్రం చదివిన లీగల్ డిపార్ట్‌మెంట్ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పలు కార్యక్రమాల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, నగదు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాజ గ్రామంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

**- ప్రారంభించిన ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ**

**వీధి కుక్కల బెడదపై ఫిర్యాదులు అందటంతో బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయించిన మంత్రి నారా లోకేష్**

**ప్రజా సమస్యలపై తక్షణం చర్యలు తీసుకుంటున్న మంత్రి నారా లోకేష్ పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**





మంగళగిరి, మేజర్ న్యూస్: కుక్కల ద్వారా నియోజక వర్గంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మంత్రి నారా లోకేష్ యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ పేర్కొన్నారు. నగర పరిధిలోని కాజ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి కుక్కల నియంత్రణ సెంటర్?ని కమిషనర్ అలీమ్ బాషా, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్యతో కలిసి ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ నియోజకవర్గంలోని వీధి కుక్కల బెడదపై నాయకులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుతో ఇక నియోజకవర్గంలో వీధి కుక్కల బెడద ఉండదన్నారు. ఎస్ఎన్ఈహెచ్ ద్వారా రూ 30 లక్షల రూపాయలతో యానిమల్ బర్త్ కంట్రోల్ యూనిట్?ను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా 6750 వీధి కుక్కలు ఉన్నట్లు అంచనా వేయగా వాటిని పట్టుకొని సెంటర్‌కు తరలించి ఆపరేషన్లు చేసిన తర్వాత తిరిగి అదే ప్రాంతంలో విడిచిపెడటం జరుగుతుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ ప్రజల ఆంక్షల మేరకు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చొరవతోనే నియోజకవర్గంలోని అన్ని రోడ్లకు మోక్షం కలిగిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం కానీ, ఆళ్ల రామకృష్ణారెడ్డి కానీ ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. ఎంటీఎంసీ కమిషనర్ షేక్ అలీమ్ బాషా మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి వాటి సంతతిని ఆపేందుకే మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందుకోసం ఇద్దరు వెటర్నరీ డాక్టర్లను, కుక్కలను పట్టడానికి 10 మంది వ్యక్తులను నియమించినట్లు చెప్పారు. బర్త్ సెంటర్‌లో 108 కుక్కలు ఉండేలా ఏర్పాట్లు చేయగా, ప్రతి రోజు 27 కుక్కలకు ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. కుక్కలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుని వాటిని డాక్టర్ల సహాయంతో సంరక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ కె. శకుంతల, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లబోతు శ్రీనివాసరావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు అప్పికట్ల వెంకటాద్రి నాయుడు, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, మండల కమిటీ కార్యదర్శి చింకా కోటేశ్వరరావు, కుక్కమళ్ళ రవి, కుక్కమళ్ళ దానియేలు, కుక్కమళ్ళ స్వామి, భాస్కర్ రెడ్డి, దానబోయిన రామరాజు, డిఈ, ఏఈ లు నగరపాలక సంస్థ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నార్నెపాడులో తెదేపా సభ్యత్వ నమోదు



ముప్పాళ్ళ, మేజర్ న్యూస్: మండలం పరిధి లోని నార్నెపాడు గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. గుంటూరు నగర మాజీ మేయర్, నియోజకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తకు రూ.100తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందన్నారు. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీదన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శృంగేరి శారద పీఠాధిపతిని కలిసిన ఎమ్మెల్యేలు





గుంటూరు, మేజర్ న్యూస్: శృంగేరి శారద పీఠాధి పతులు జగద్గురు విధుశేఖర భారతి మహాస్వామి శనివారం గుంటూరు విచ్చేసిన సందర్భంగా వారిని దర్శించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యురాలు గళ్ళా మాధవి ,, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజినేయులు ఆశీస్సులు తీసుకున్నారు.

## ఏఎన్ యులో ఫార్మసీ వారోత్సవాలు

మేజర్ న్యూస్:-ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో 63వ, జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఇన్చార్జి రెక్టార్ ఆచార్య కే. రత్న షీలామణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలంలు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెక్టార్ మాట్లాడుతూ ఔషధాలు, వ్యాక్సిన్ తయారీలో ఫార్మశిస్టుల పాత్ర చాలా కీలకమని అన్నారు. థింక్ హెల్త్- థింక్ ఫార్మసీ పేరుతో ర్యాలీ నిర్వహణ ఆలోచింప చేస్తుందని తెలిపారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ రోగాలకు మందులను తయారు చేయటంలో బయో టెక్నాలజీ, ఫార్మసీ అత్యంత ప్రాముఖ్యత వహిస్తున్నాయని అన్నారు.

### దళిత రైతుల భూములను వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి సర్కార్

# లాక్కున్న భూముల్ని కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు వారికి ఇవ్వాలి

## బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా పూర్ణచంద్ర రావు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్**

నాడు వైసీపీ సర్కారు 7600 కోట్ల రూపాయల విలువ గలిగిన గ్రానైట్ నిక్షేపాలు ఉన్న 416 ఎకరాల భూమి మీద కన్నేసి120 దళిత రైతుల కుటుంబాలకు ద్రోహం తలపెట్టింది, బదులు 35 కోట్ల నష్టపరిహారం బిక్షంగా వేసిందని, ఈ అన్యాయాన్ని కూటమి సర్కారు వెంటనే సరి చేసి దళితుల భూములు వారికే తిరిగి ఇవ్వాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ డా జుజ్జవరపు పూర్ణచంద్ర రావు డిమాండ్ చేసారు. శనివారం యడవల్లి గ్రామంలో నిర్వహించిన దళిత ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 1975 లో ప్రభుత్వం 416 ఎకరాల భూమి ఇచ్చింది. అప్పటి నుండి ఈ భూములే జీవనాధారంగా దళితులు బ్రతుకుతున్నారు. ఈ భూముల్లో గ్రానైట్ నిక్షేపాలున్నాయని సొసైటీని రద్దు చేసి వైసీపీ ప్రభుత్వం దళిత రైతుల భూములను బలవంతంగా లాగేసుకొన్నది. వైసీపీ ప్రభుత్వం %+రా% 270 ద్వారా మైనింగ్ కార్పొరేషన్ కి ఇచ్చింది. ఈ అక్రమ చర్యతో భూములను ప్రైవేట్ వారికి కట్టబెట్టి వారు ఎకరానికి 200 కోట్ల విలువ గ్రానైట్ తవ్వుకునేలా దారుణానికి ఒడిగట్టింది నాటి సర్కారు. ఇదే దళితులకే ఎందుకు ఇవ్వరు ఈ హక్కులు.? మోసం చేసి, అక్రమంగా గుంజుకున్నారు. ఎందుకంటే దళితులు బలహీనులు, చాలామంది చట్టం లో బరుచుకుని, మభ్యపెట్టి ఎదురు ఎకరానికి ముష్టి పారేస్తామంటే అది మీ జేబులో సొమ్మా? దళితులు, ఎస్టీలు, బీసీలు కట్టే 64 శాతం టాక్సులు. దళితులకు మూడెకరాలు ఇస్తామని చెప్పి, ఇచ్చిన భూమి కూడా గుంజుకుంటారా? ఇది చుండూరు, కారంచేడు హత్యలకంటే ఘోరం అంటూ గత పాలకొలపైన నేటి పాలకులపైన మండిపడ్డారు. అంతేకాకుండా మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేసి వైద్యవిద్యకు పేదలను దూరం చేస్తోందని, విశాఖ స్టీల్ ప్రైవేట్ పరం చేస్తోందని, దేశసంపదను యావత్తు ప్రైవేటుకు, వ్యాపారం చేసుకునే ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఈ పార్టీలు ధారాదత్తం చేస్తున్నాయని, బహుజన్ సమాజ్ పార్టీ చూస్తూ ఊరుకోదని, చంద్రబాబు సర్కారు ఇకనైనా కళ్లుతెరవాలని, నేడు యడవల్లి దళితుల సమస్య రాష్ట్ర సమస్యని పూర్ణచంద్ర రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బీ.పరంజ్యోతి, ఇతర పార్టీ, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.

### మహారాష్ట్రలో పవన్ కళ్యాణ్ ప్రచారం చేసిన

# ప్రతి చోటా విజయమే

### రాజకీయాల్లోనూ పవన్ కళ్యాణ్ పవర్‌స్టారే

### జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జన సేన అధినేత పవన్ కళ్యాణ్.. నిజంగా పవర్ స్టార్ అనిపించు కున్నాడని, పొలిటికల్‌గా కూడా ఏపీలో పవర్ సాధించటంతో పాటు పక్క రాష్ట్రాల్లో సైతం తన ఎన్‌డీఏ అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్‌డీఏకు చెందిన మహా యుక్తి కూటమి విజయం సాధించటం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

#### మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ ప్రచారం ఓ ప్రభంజనం..

మహారాష్ట్ర ఎన్నికల సమయంలో... జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్... ఏపీ డిప్యూటీ హోదాలో... ప్రచారం చేశారని గుర్తు చేశారు. మహారాష్ట్రలోని అనేక చోట్ల ప్రచారం నిర్వహించి, పలు చోట్ల బహిరంగ సభలు నిర్వహించారన్నారు. పవన్ అక్కడి ప్రజల మనసులను గెలుచుకొని అక్కడి అభ్యర్థుల గెలుపుకు కారణమయ్యారని వివరించారు. సనాతన ధర్మాన్ని రక్షించాలని, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని పవన్ కళ్యాణ్ పిలుపు నిచ్చారన్నారు. పూణే, బల్లార్ పూర్, షోలాపూర్, డెగ్లూర్, లాతూర్ లలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారని, ప్రచారం నిర్వహించిన ప్రతి ప్రాంతంలోనూ ఎన్‌డీఏ అభ్యర్థులు విజయం సాధించారన్నారు.

## ఓసీల ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల తో నష్టపోతున్న ఓబీసీలు

### ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన



పెదకాకాని, మేజర్ న్యూస్:-

అగ్రవర్ణ పేదలకు ఇస్తున్న ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల, అతి తక్కువ మార్కులతో విద్యాలయాలలో సీట్లు, ఉద్యోగాలను పొందడం వల్ల అణగారిన రిజర్వేషన్ వర్గాలు,ముఖ్యంగా ఓబీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రమైన పెదకాకానిలో ఏర్పాటు చేసే విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ గతంలో బీసీ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీలు విద్యా ఉద్యోగ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపకపోయినా,అంటే ఎక్కువ మార్కులు రాకపోయినా రిజర్వేషన్ల కారణంగా ప్రవేశాలు పొందే వారని, అందువల్ల ప్రతిభ దెబ్బతింటుందని ఆధిపత్య కులాల వారు అపవాదులు వేసేవారన్నారు. కానీ నేడు అగ్రకుల పేదలు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా,గత రిజర్వేషన్ వర్గాల కంటే అతి తక్కువ మార్కులతో విద్య, ఉద్యోగాలలో ప్రవేశాలు పొందుతున్నారని, ప్రతిభ ఎవరి సొత్తు కాదని,అగ్రకుల పెత్తందారీ వర్గాలు గుర్తించా లన్నారు.ఆర్థికంగా వెనుకబడి ఉన్న అగ్రకుల పేదలకు బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించి ప్రభుత్వ పథకాల ద్వారా పేదరిక నిర్మూలన చేయాలి తప్ప,రాజ్యాంగబద్ధ రిజర్వేషన్లను స్కీములు స్థాయికి దిగజార్చి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇవ్వడం అన్యాయమన్నారు. దేశ జనాభాలలో 15% గా ఉన్న ఆదిపత్య కులాల వారిలో పేదలు మూడు శాతానికి మించి ఉండరని, వారికి 10% రిజర్వేషన్లు ఇచ్చి, ఈరోజు ఏమాత్రం ప్రతిభ చూపని, తక్కువ మార్కులు వచ్చిన వారికి విద్యా ఉద్యోగాలలో అవకాశాలు కల్పించడం ప్రతిభకు తూట్లు పొడవటం కాదా?!..అంటూ కేసన ప్రశ్నించారు.మెరిట్ మార్కులు సాధించిన బీసీ, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు ఓపెన్ కేటగిరిలో పోస్టులు పొందే జీవో 55ను రద్దుచేసి,మెరిట్ మార్కులు పొందిన వీరిని కూడా రిజర్వేషన్ కేటగిరీ పోస్టులతో భర్తీ చేసే జీవో 29ను అమలు పరచడం వల్ల రిజర్వేషన్ వర్గాలకు, ముఖ్యంగా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఉదాహరణకు 2024లో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ 113 పోస్టుల భర్తీ ఫలితాలు చూస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు కలిపి 33+16+11=60 పోస్టులు మాత్రమే ఇచ్చి,ఓసీ ఈ డబ్ల్యూ ఎస్ కు 53 పోస్టులతో భర్తీ చేశారన్నారు.ఈ విధంగా చూస్తే జనాభాలో 85 శాతంగా ఉన్న అట్టడుగు వర్గాలకు 54 స్థానాలను మాత్రమే కల్పించి, 15 శాతం గా ఉన్న ఆధిపత్య కులాల అభ్యర్థులకు 46 స్థానాలను కల్పించడం వెనుకబడిన తరగతుల వారి అవకాశాలను దెబ్బ తీయడమేనన్నారు .అందుకే జీవో 29 రద్దు పరచి, పాత జీవో 55 అమలు చేయాలన్నారు.అగ్రవర్ణ పేదలు ఎవ్వరూ అడగకపోయినా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల( ఈడబ్ల్యూఎస్ ) పేరుతో ఇచ్చిన 10 శాతం రిజర్వేషన్ల చెల్లుబాటును, అందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన 103వ రాజ్యాంగ సవరణను,9 మందికి మించిన ధర్మాసనం ద్వారా సుప్రీంకోర్టు పునః సమీక్షించాలని కోరుతున్నామన్నారు.సీజే మా విజ్ఞాపనను సుమోటోగా స్వీకరించి, అణగారిన రిజర్వేషన్ వర్గాలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# పండగ వాతావరణంలో చీఫ్ విప్ జీవీ స్వాగత సంబరం

వినుకొండ, మేజర్ న్యూస్



చీఫ్‌విప్ హెూదాలో నియోజకవర్గంలో మొదటి సారి అడుగు పెట్టిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులకు పండగ వాతావరణంలో సంబరాల స్వాగతం లభించింది. గుంటూరు నుంచి వినుకొండ వచ్చిన జీవీకి నరసరావుపేట బైపాస్ వద్ద మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్య కర్తలు సాదగ స్వాగతం పలికారు. అనంతరం వినుకొండ నియోజకవర్గ స్వాగతద్వారం శావల్యాపురం మండలం గంటా వారిపాలెం వద్ద అడుగడు గునా ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. భారీ క్రేన్ల సాయంతో జీవీకి గజమాలలు వేసి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఓపెన్ టాప్ కారు నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు చీఫ్ విప్ జీవీ. శావల్యాపురంలో స్వర్గీయ ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ గజమాల వేసి జీవీపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. కనమర్లపూడి వద్ద తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు స్వాగత ర్యాలీలో పాల్గొన్నారు. కనమర్లపూడి, శావల్యాపురంలో భారీ గజమాలలతో తమ అభిమాన నాయకులను స్వాగతించారు. ర్యాలీ సందర్భంగా ఉదయం నుంచీ నియోజకవర్గం నలుమూలల నుంచి అభిమానులు, తెలుగుదేశం, జనసేన, భాజపా కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అభిమానగణంం, వేలాదిమంది కార్యకర్తల సంబరాల మధ్య బైక్ ర్యాలీ ముందుకు సాగింది. అనంతరం వినుకొండ శివయ్య స్తూపం సెంటర్‌లో బహిరంగ సభ, గంగినేని ఫంక్షన్ హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా స్వాగతం పలికిన నేతలు

వినుకొండ నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మానుకొండ శివప్రసాదరావు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి షమీంఖాన్, టౌన్ పార్టీ అధ్యక్షుడు ఆయుబ్ ఖాన్, బిజెపి జిల్లా కార్యదర్శి నిశంకర్ శ్రీనివాసరావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొనిజేటి నాగ శ్రీను రాయల్, టిడిపి నాయకులు లగడపాటి వెంకట్రావు, పెమ్మస్థాని నాగేశ్వరరావు, నియోజకవర్గ పరిశీలకులు లు బిజెపి యార్లగడ్డ లెనిన్ కుమార్, బిజెపి నాయకులు మేడమ్ రమేష్, వీరయ్య, టిడిపి నాయకులు పత్తి పూర్ణచంద్రరావు ,పీవీ సురేష్ బాబు, అన్ని మండల పార్టీ ప్రెసిడెంట్లు గుంటూరు సాంబశివరావు, మీసాల మురళీకృష్ణ యాదవ్, తిరుమల శెట్టి బాలయ్య, మాదినేని ఆంజనేయులు, జరపాల గోవింద నాయక్, టిడిపి నాయకులు, సౌదాగర్ జానీ భాష, రాపర్ల జగ్గారావు, న్యాయవాదులు నలబోలు రామకోటేశ్వరరావు, పొట్లూరు సైదారావు, సిద్దయ్య, దాసరి కోటేశ్వరరావు, పల్ల మీసాల దాసయ్య, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.







